**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

**ప్రచురణార్థం:** సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి పెనుమల్లి మధు ఈరోజు (2 ఏప్రిల్) ముఖ్యమంత్రికి వ్రాసిన లేఖను ప్రచురణార్ధం పంపుతున్నాం. **– జె.ప్రభాకర్,** ఆఫీస్ కార్యదర్శి

**సాధారణ రోగుల పట్ల జాగ్రత్త చర్యలు తీసుకోండి**
**– ముఖ్యమంత్రికి సిపిఎం విజ్ఞప్తి**

సాధారణ వ్యాధులతో బాధపడుతున్న వారి ఆరోగ్యం పట్ల జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి సిపిఎం విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి పి.మధు ముఖ్యమంత్రికి గురువారం ఓ లేఖ రాశారు. 'కరోనా మహమ్మారిని ఎదుర్కొనేందుకు విధించిన లాక్‌డౌన్ వల్ల డయేరియా, జ్వరం, పొంగు, తట్టు, ఆస్తమా, మధుమేహం, రక్తపోటు, క్యాన్సర్ వంటి వ్యాధులతో రోగులు అనేక ఇబ్బందులెదుర్కొంటున్నారు. కరోనా నియంత్రణలో భాగంగా ప్రైవేటు ఆసుపత్రులను చాలా వరకు మూసివేశారు. కరోనాతో సంబంధం లేని అత్యవసర వైద్య సేవలతోబాటు సాధారణ కాన్పుల గురించి కూడా పట్టించుకోవడంలేదు. కరోనా నియంత్రణకు ప్రైవేటు ఆసుపత్రులను ప్రభుత్వ పరిధిలోకి చేర్చుతూ ప్రభుత్వం తీసుకున్న చొరవను సిపిఎం స్వాగతిస్తోంది. కరోనా వ్యాధి కాకుండా ఇతర వ్యాధులతో బాధపడే వారికి ఏయే ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యసేవలు అందిస్తున్నారో వివరాలను నోటీపై చేయాలని కోరుతున్నాం. ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలో ఈ వివరాలు నోటిఫై చేస్తే ఆ హెల్త్ కేర్ సెంటర్లకు ప్రజలు వెళ్లేలా చూడొచ్చు. దీనివల్ల ఇతర వ్యాధులు ప్రబలకుండా, మరణాలు సంభవించకుండా నివారించేందుకు వీలవుతుంది. ఇందుకు సంబంధించిన మార్గదర్శకాలను డాక్టర్ల సంఘాలకు కూడా తెలియజేయాలి. దీని ద్వారా ప్రజల ఆరోగ్య సమస్యల్ని అర్థం చేసుకుని ప్రజలకు, ప్రభుత్వానికి సహాయం చేసే అవకాశం ఉంటుంది. సాధారణ వ్యాధులతో బాధపడేవారి కోసం కొన్ని అంబులెన్సులను అందుబాటులో ఉంచాలి' అని కోరారు.

= = = =